# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 23 | జులై | 2024 — పేజీలు: 10


## రైతు రుణమాఫీ ప్రక్రియ పరిశీలన

బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్.

2





### ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్న రియాల్టర్లు.. ప్రేక్షక పాత్ర వహిస్తున్న మండల అధికారులు.. నోటీసులకి పరిమితమైన అధికార యంత్రాంగం... అక్రమ ఫాం ల్యాండ్స్‌పై పై చర్యలు ఉన్నట్టా? లేనట్టా?

# ఫాం ల్యాండ్స్ అక్రమాల జోరు..

చింతపల్లి జూలై 22 (ప్రజాజ్యోతి) హైదరాబాద్ కి సమీపంలో ఉన్న చింతపల్లి మండలం అక్రమాలకు కెరఫ్ అడ్రస్ గా మారింది.ఏ వ్యాపారం జరగాలన్న చింతపల్లి సెంటర్ ప్రధాన పాత్ర వహిస్తుంది. ముఖ్యంగా భూముల రేట్లకు రెక్కలు రావడంతో అక్రమాలకు అడ్డే లేకుండాపోయింది. ఇప్పటికే అక్రమ లే అవుట్ లకి సామాన్య ప్రజలు బల వుతుంటే అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. చింతపల్లి మండలానికి సమీపంలో ఉన్న వివిధ గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఫాం ల్యాండ్ పేరుతో ప్లాట్ల దందా జోరుగా జరుగు తుంది. వ్యవసాయ భూములను సైతం చిన్నచిన్న విస్తీర్ణంగా మార్చి ఫాం ల్యాండ్స్ పేరిట విక్రాయిస్తు న్నారు. ఒకవైపు వ్యాపారులుసాగు భూమిని సాగేతర భూమిగా చూపి కొనుగోలు దారులకు అంటగడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్నారు. సాగు భూమినీ కొనుగోలు చేసిన వ్యాపారులు రోడ్లు విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు ఫాం ల్యాండ్ లో సుగంధ మొక్కలు నాటి కస్టమర్లకు ఎర వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గుంట రెండు గుంటల విస్తీర్ణన్ని ప్లాట్స్ గా మర్చి అమ్మలు చేస్తూ కొత్త మోసానికి తెర తీస్తున్నారు. కాలి స్థలంలో కొబ్బరి, మామిడి, జామ చెట్లను పెంచుతున్నారు.ఎకరా భూమిని 50 నుండి 70 లక్షల మధ్య కొనుగోలు చేసి గజం సుమారు 10 వేలకు పైగా అమ్మకాలు చేస్తున్నారని ప్రచారం.దీని వల్లనా ప్రభుత్వనికి పన్నులు ఏమి ఉండకపోగా

..మిగతా 2లో

## ప్రజావాణి దరఖాస్తులన్ని 15 రోజులలో పరిష్కరించాలి

### వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలన్నిటిని ఈ నెలాఖరులకు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



నల్లగొండ జులై 22(ప్రజాజ్యోతి): సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివిధ అంశాలపై సమీక్షించారు. మొక్కలు నాటడం తో పాటు, వాటిని సంరక్షించడం ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ఆయా సంస్థలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు, మంచి మొక్కలు నాటాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టాలని అన్నారు ప్రజావాణిలో భాగంగా వచ్చిన ఫిర్యాదులన్నింటిని వచ్చే 15 రోజుల్లో నూటికి నూరు శాతం పరిష్కరించాలని, ఇకపై ఏ వారం ఫిర్యాదులు ఆవారమే పరిష్కరించే విధంగా అధికారుల వద్ద ఆ వారానికి సంబంధించిన పిర్యాదులు మాత్రమే ఉండాలని అన్నారు. రుణమాఫీకి

..మిగతా 2లో

## మునుగోడు మండల కేంద్రంలో మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉంచే క్షమించేది లేదు

### సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఖాళీ స్థలాలలో చెట్లు,చెత్త లేకుండా నివారణ చర్యలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు జూలై22(ప్రజాజ్యోతి): వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ముందుగా మరుగు నీటి నిలువ లేకుండా చేయాలన్నారు. మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మునుగోడు పట్టణంలోని పలు వార్డు వీధులలో మురుగునీరు నిల్వ ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు, చినుకు పడితే వర్షాకాలంలో చిత్తడి చిత్తడిగా ఉంటది,వర్షం నీరు నిలవకుండా దిగువకు వెళ్లే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గృహ సముదాయాల మధ్య కాలి ప్లాట్ల(స్థలం)లో నీటి నిల్వ చేరి పందులకు,దోమలకి నిలియంగా

..మిగతా 2లో



# ఫాం ల్యాండ్స్ అక్రమాల జోరు..

మొదటి పేజీ తరువాయి...

వ్యాపారులకు కనీసం రెండు మూడింతలా మిగులు ఉంటుందని అంచనాలు ఉన్నాయి. అయితే ఇప్పటికే కొన్ని అక్రమ ఫాం ల్యాండ్స్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్లు అధికారులు చెపుతున్నారు. మరి నోటీసులకే పరిమితం అవుతారా లేక చర్యలు తీసుకుంటారా చూడాలి.

**నిబంధనలు ఏం చెప్తున్నాయి అంటే.**

సాగు భూమిని నాలా అనుమతి పొందాకే సాగేతర రంగాలకు వినియోగించాలి, పంచాయతీ, డిటిసిపి లేఅవుట్ అనుమతి పొందాలి. స్థలంలో 10% శాతం పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి. ఆ భూమి విస్తరణను బట్టి ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు నిర్మించాలి. డ్రైనేజీ నిర్మాణం కట్టాలి. కానీ ఫాం ల్యాండ్స్ లో ఇవేమి ఉండవు. దీంతో ప్రభుత్వానికి రావాల్సినపన్ను ఎగనామం పెట్టడంతో భారీ గండి కొడుతుందంట చెప్పొచ్చు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఫాం ల్యాండ్స్ పై చర్యలు తీసుకొని ప్రభుత్వానికి గండి కొట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ ఫాం ల్యాండ్స్ పై పూర్తి సమాచారం రేపటి కథనంలో...

## మునుగోడు మండల కేంద్రంలో మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉంటే క్షమించేది లేదు

మొదటి పేజీ తరువాయి...

మారడంతో ఫ్లాట్ యజమానికి వెంటనే నీటి నిలువ లేకుండా చేయాలని చెప్పారు. ఇరుకుగా ఉన్న డ్రైనేజీ లను వెడల్పు చేయాలని, డ్రైనేజీల మీద కట్టడాలను కూల్చివేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్,జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.స్థానిక నాయకులతో కలిసి పలు వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని,ఆ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మండల నాయకులు మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, పాల్వాయి చెన్నారెడ్డి, సాగర్ల లింగస్వామి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పోలగొని ప్రకాష్ గౌడ్,పాల్వాయి జితేందర్ రెడ్డి,మండల అధికారులు ఎంపీడీవో పూజ,ఎంపీఓ స్వరూప రాణి,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులన్నీ 15 రోజులలో పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

సంబంధించి ఇంకా రుణమాఫీ జమకాని అకౌంట్ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య, వైద్య రంగాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి-ఎస్ ఐపాస్, టీ ప్రైడ్ కింద పరిశ్రమల ఏర్పాటు, సబ్సిడీ పై వాహనాల అనుమతికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రైతు రుణమాఫీ ప్రక్రియ పరిశీలన

**బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 22 (ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణంలోని నాగార్జున గ్రామీణ బ్యాంక్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబి బ్యాంకులో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సిబ్బంది చూడాలని తెలిపారు.గ్రామీణ బ్యాంకు నందు కేసారం గ్రామంలో వచ్చిన మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలెక్టర్ మాట్లాడారు రుణమాఫీ రైతు ఖాతాలో ఎంత జమ అయిందో కలెక్టర్ పరిశీలించారు.ఖాతాలో 95,650 రూపాయలు రైతు రుణమాఫీ క్రింద జమ అయినవని రైతు కలెక్టర్కు తెలిపారు.అనంతరం ఎస్బిఐ ఎడిబి బ్యాంకు ను కలెక్టర్ పరిశీలించారు.రైతు రుణమాఫీ వాల్య తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగులు 81,057,రుణమాఫీ కింద లోన్ తీసుకోనగా ప్రభుత్వం పూర్తిగా 81,057 రుణమాఫీ చేసిందని నాగులు కలెక్టర్కు వివరించారు.పిల్లలజగ్గ తండా గ్రామానికి చెందిన గుగులోతు సాజి క్రాప్ లోను ద్వారా 94,148 రూపాయలు తీసుకొనగా రుణమాఫీ కింద ప్రభుత్వం 94,148 రూపాయలు జమ చేసిందని సంతోషంగా కలెక్టర్కు వివరించారు. బ్యాంకర్లు రైతులకు రుణమాఫీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతాలో జమైనది వివరంగా తెలపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట లీడు బ్యాంకు మేనేజర్ చింతల బాబుజి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,వ్యవసాయ అధికారి దినకర్,బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించి హక్కు గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేదు

**కేసీఆర్ ఫోటోతో రాజకీయ పబ్బం గడిపిన మాజీ ఎం ఎల్ ఏ సునీత కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారిని విమర్శించే హక్కు లేదు: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డిలి**



యాదాద్రి భువనగిరి జూలై 22 (ప్రజాజ్యోతి) జిల్లా ప్రతినిధి: ఆత్మకూరు ఎం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి పై అనుచితంగా మాట్లాడిన మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నీ విమర్శిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి గారు మాట్లాడుతూ...రెండుసార్లు కేసీఆర్ ఫోటో తో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎక్కడ అభివృద్ధి చేసిందో చూపించాలి అన్నారుమహిళా గవర్నర్ను దుర్భాషలాడినప్పుడు విప్ గా, సాటి మహిళగా నోరు పడేసుకున్నప్పుడు ఎక్కడ పోయిందో మీ నైతికత అని విమర్శించారు.తెలంగాణ దొరల పాలన నుండి విముక్తి కలిగించి ప్రజా పాలన వైపు నడిపిస్తూ ప్రజా సంక్షేమం కోసం 6 గ్యారంటీలను అమలు పరుస్తూ రైతు రుణమాఫీ, రైతుభరోసా మరియు రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా పాలన నడిపిస్తున్న మా ప్రభుత్వం పై గాని మా నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు

అధికారం లేకపోయినా నియోజకవర్గ సంక్షేమం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజా నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి పట్ల అడ్డగోలుగా నోరు పడేసుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్దులు, జన్నాయికోడే నగేష్, తండ శ్రీశైలం గౌడ్, బాశబోయిన పాపయ్య, కందాడి దశరథ రెడ్డి, పోతగాని మల్లేశం, ఎలగందుల శ్రీను, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలలో పిడిఎస్ బియ్యం పట్టివేత



తిరుమలగిరి జూలై 22 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల కేంద్రంలోని వశిష్ట స్కూల్ వద్ద తిరుమలగిరి ఎస్సై వారి సిబ్బందితో ఈరోజు సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనమును అక్కడ ఆపేసి ఇద్దరు వాహనం దిగి పారిపోగా ఇట్టి టాటా ఏసీ ని పరిశీలించి తనిఖీ చేయగా టాటా ఏసీ వాహనం నెంబర్ TS 08 UL 3080 గల టాటా ఏసీలో 50 కేజీలు గల 48 పిడిఎస్ బియ్యం బ్యాగులు కలవు మొత్తం 24 క్వింటాల బియ్యం కలవు ఇట్టి టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం అయినదని ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు

## మిర్యాలగూడ ఆర్టీసీ డిఎంగా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్ రెడ్డి

మిర్యాలగూడ, జూలై 22,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ గా గంగుల రామ్మోహనరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పని చేస్తున్న డిపో మేనేజర్ బి.పాల్ నిజామాబాద్ జిల్లాకు బదిలీ కాగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న రామ్మోహన్ రెడ్డి మిర్యాలగూడకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగుల, ప్రజల సహకారంతో డిపోను మరింత లాభాల బాటలో నడిపిస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిఐ భారతిబాయి,ఎఫ్ఎం పి. యాదగిరి,జానకిరాంరెడ్డి, శ్రీనివాస్,ఏఎస్ రావు, జనార్ధన్ లు అభినందనలు తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి విచ్చేసిన మాజీమంత్రి జగదీష్ రెడ్డికి ఘన స్వాగతం



పెన్ పహాడ్ ప్రతినిధి జులై 22( ప్రజా జ్యోతి ): మూడవసారి సూర్యాపేట శాసనసభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ని ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన పెన్ పహాడు టిఆర్ఎస్ నాయకులు పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ గుంట కండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినందుకు వారికి స్వాగతం పలుకుతున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య , సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు ,సింగిల్ విండో చైర్మన్లు నా తల జానకిరామ్ రెడ్డి ,వెన్న సీతారామరెడ్డి పార్టీ నాయకులు జూలకంటి వెంకట్ రెడ్డి, ఉర్లకొండ రాధాకృష్ణ,చెన్ను శ్రీనివాస్ రెడ్డి నెమ్మది నగేష్, భూక్య రవీందర్, వెంకన్న, రామినేని కృష్ణయ్య,మామిడి సుధాకర్ ,మీసాల లచ్చయ్య ,మామిడి వెంకన్న, ఎస్కే కాసిం, పేర్ల లింగయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు



# ఆధునిక సమాజంలో స్త్రీలపై జరుగుతున్న దాడులకు పాలకులు సిగ్గుపడాలి

**సమావేశంలో మాట్లాడుతున్న పి ఓ డబ్ల్యు ప్రధాన కార్యదర్శి రాచకొండ సీత.**




ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): నేటి ఆధునిక సమాజంలో కూడా స్త్రీలపై ఇప్పటికి దాడులు, వివక్షత, అసమానత కొనసాగడం పట్ల పాలకులు సిగ్గుపడాలని, మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింసలు, అఘాత్యలు, అత్యాచారాలపై పాలకులు సిగ్గుపడాలని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ సీత అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పిఓడబ్ల్యు జిల్లా ఏడవ మహాసభ జిల్లా నాయకులు పద్మ శశిరేఖ, తమ్మడి మాధవి, కొంగర ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక అవమానాలకు, అన్యాయాలకు గురి అవుతున్నారని వీటి నుండి బయటపడాలంటే స్త్రీలు ప్రస్తుత వ్యవస్థ లోసుగులను, అసమానతలను, దోపిడి విధానాలను, చట్టాల పేరుతో వాటిని ఎలా బలహీన పరుస్తున్నారు అర్థం చేసుకుని మహిళలు సమరశీల, సంఘటిత, మహిళ ఐక్య ఉద్యమాలను నిర్మించాలని అందుకు మహిళల ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఇంటికి దీపం ఇల్లాలు, మా ఇంటి మహాలక్ష్మి, ఆడపిల్లలు ఉన్న ఇల్లు కళకళలాడుతుందని చెప్పడం వట్టి భ్రమ అని, ఇది మహిళలను ఈ పేర్లతో మోసగించడమే అవుతుందని, ప్రస్తుత మహిళల పరిస్థితి చూస్తే అర్థమవుతుందని అన్నారు, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల్లోకంపై జరుగుతున్న వివక్షతను ప్రస్తుతం ఉనికిలో ఉన్న మహిళా చట్టాలు ఏమి చేయలేకపోతున్నాయని, ఈ చట్టాలు పలుకుబడి, అధికారం ఉన్న దౌర్జన్యకారులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ లైంగిక వేధింపులు, మణిపూర్ లో ఆదివాసులపై అత్యాచారాలు, వివస్త్రను చేసి ఊరేగించడం, అత్యాచారాలు చేసి హత్యలు చేయడమే ఎందుకు నిదర్శనమని అన్నారు. బలమైన మహిళా పోరాటాలను తీవ్రతరం చేసినప్పుడే ఇలాంటి దాడులను ఎదుర్కొంటామని అందుకు ప్రగతిశీల మహిళా సంఘం నిరంతరం మహిళల ఐక్యత కోసం వారి రక్షణ కోసం, అంతిమంగా సమానత్వ సమాజం కోసం మహిళా జనోదరణ కోసం పిఓడబ్ల్యూ రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. మహాసభలకు ముందు మాజీ ఎంపీటీసీ ఏనుగుల నరసమ్మ పి ఓ డబ్ల్యు జండా ఎగురవేసి మహిళా ఉద్యమంలో అమరులైన వారికి రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు తమ్మడి ఉమా, బర్మా సుజాత, గడ్డం పద్మ, చీర బోయిన లక్ష్మి, ఏనుగుల బాలమని, పాకాల సరిత, బెజడి వినోద, కొమ్మిడి లతా తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి మామిడాల మహేష్.**

ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రవేశ పెడుతున్న సందర్భంగా విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) రాష్ట్ర కోశాధికారి మామిడాల మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన పి డి ఎస్ యు డివిజన్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేసి విద్యార్థుల నాదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గతంలో ప్రకటించిన విధంగా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని, యూనివర్సిటీలకు శాశ్వతపాదిపదికన వైస్ ఛాన్సలర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎం మధు, ఎం ప్రవీణ్, నాని, సందీప్ తదితరులు ఉన్నారు.





# ఎస్టిఓ అకౌంటెంట్ ఖదీర్కు ఆలేరు ఎస్టిఓ సిబ్బంది సన్మానం

ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): ఆలేరు ఎస్ టి ఓ కార్యాలయంలో గత 15 సంవత్సరాలుగా అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఖదీర్, సభార్డినేట్ సత్యం బదిలీపై మోత్కూర్ కు వెళ్తున్న సందర్భంగా ఆలేరు ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది ఖదీర్, సత్యం లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్టీవో మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా ఆలేరు ఎస్ టి ఓ పరిధిలో ఉద్యోగులకు విశేష సేవలు అందించి అందరి అభిమానం పొందిన ఖదీర్, సత్యం లు బదిలీల భాగంగా మోత్కూర్ కు వెళుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి అన్ని విధాలుగా మంచి జరగాలని, అందరి అభిమానాలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అకౌంటెంట్ గురునాథ్, విశ్రాంత ఉపాధ్యాయుల ఆలేరు ఎస్ టి ఓ పరిధి సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు, గంగిటి కిష్టయ్య, మండల పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా అలీ, ఆలేరు మండల శాఖ గౌరవ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు పరచాలి

**బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలి**
**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ**
**తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత**



భూదన్ పోచంపల్లి, జులై 22 (ప్రజాజ్యోతి): రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా భూదాన్ పోచంపల్లి తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డికి కార్యాలయంలో ఓబీసీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ గంగాపురం శ్రావణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారాని వెంటనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ మండల అధ్యక్షుడు రాజు యాదవ్ పట్టణ అధ్యక్షుడు డబ్బికారి సాయిష్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గంజి బసవలింగం సీనియర్ నాయకులు నోముల గణేష్ టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేష్ టౌన్ మహిళా మోర్చా బండిరాల సుశీల టౌన్ బీజేవైఎం అధ్యక్షుడు శ్రీకాంత్ చీరాల లింగయ్య పల్లకాడి బసవయ్య తండ రమేష్ గౌడ్ రామ్ గౌడ్ జంగయ్య గౌడ్ చిటుకుల అమ్మదాస్ మూటపురం రవి వంగూరు సిద్దు నరేందర్ దోర్నాల సతీష్ పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలు దాటిన రజక వృత్తి దారులకు పింఛన్లు ఇవ్వాలి

**హుజూర్ నగర్ లాండ్రిషాప్ అసోసియేషన్**



హుజూర్ నగర్ జూలై 22 (ప్రజా జ్యోతి): 50 సంవత్సరాలు దాటిన రజక వృత్తిదారులకు ప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలని పట్టణ రజక సంఘం నాయకులు, లాండ్రి షాప్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రజాభవన్లో జరిగిన రజక వృత్తిదారుల లాండ్రీ షాపు అసోసియేషన్ సభ్యుల సమావేశంలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రజక వృత్తి చేసుకునేవారిని ఆదుకోవాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో, సంక్షేమ వసతి గృహాల్లో రజక కులస్తుల నే దోబీ లుగా గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి రజక వృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు, రజక బంధు పథకం అమలు చేయాలని కోరారు . ఈ సమావేశంలో లాండ్రీ షాప్ అసోసియేషన్ నాయకులు వడ్లాణపు శ్రీనివాసు ఇందిరాల పిచ్చయ్య, దుగ్గి నర్సింహా, ఇందిరాల రాము, అలవాల మధు, వడ్లాణపు నరిసింహ, ఇందిరాల నర్సిమ్మ తిరపయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా ఇసుక ట్రాక్టర్ సీజ్



కొండమల్లేపల్లి,జూలై 22, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలో జేబి కాలని వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ రామూర్తి సోమవారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు కొండమల్లేపల్లి పట్టణంలోని జేబీ కాలనీ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు సమాచారం అందిందని తెలిపారు. సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్ ఇసుకతో పట్టుకుని స్టేషన్కు తరలించి ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ఆలగడపలో 5క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం ఆలగడపలో సోమవారం ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై కే.నరేష్ కుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారంతో 100కాల్ సిబ్బంది ఆలగడప లోని జిల్లా అన్నమ్మ ఇంటిని తనిఖీ చేయగా పట్టాల కింద దాచిన పది బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు పరండాలో దాచి ఉంచడంతో బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





## కరాటేలో కోదాడ స్టూడెంట్ కోఫో ఖాన్ విద్యార్థుల ప్రతిభ

కోదాడ టౌన్ జులై 22 (ప్రజా జ్యోతి): కోదాడ శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన స్టూడెంట్ కోఫో ఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ లో వారి ప్రతిభను చూపించి వివిధ పథకాలు సాధించారు.క్లబ్ విద్యార్థులు సాన్విత గోల్డ్ మెడల్, మణికంఠ రామ్ గోల్డ్ మెడల్, మీరా సిల్వర్ మెడల్ ,నాగ రుద్ర సిల్వర్ మెడల్ ,తీర్థ బ్రాంజ్ మెడల్ నోహిత బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కోఫో ఖాన్ తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఆరే మాధవి లత తెలిపారు. ఈ సందర్భంగాటోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ కన్నన్ గౌడ్ రుద్రమదేవి అకాడమీ చీఫ్ రవి చేతుల మీదుగా విజేత లు మెడల్స్ అందుకున్నట్లు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాడుతాం

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ**

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం. అది సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని,ఎంఆర్ పీ ఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ అన్నారు. దేశంలో మాదిగ మాదిగ ఉప కులాల,న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత,30 సంవత్సరాలుగా అలు పెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.10 సంవత్సరాల, క్రితం కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి, చెయ్యకపోవడం మరల అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత,కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు,విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ, చలో ఢిల్లీకార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.



# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్

**సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజన్ సాధన పోరాట సమితి కన్వీనర్ పసుపునూరి వీరేశం.**



ఆలేరు, జూలై 22(ప్రజాపోరు): రానున్న అసెంబ్లీ సమావేశంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై అధికారిక ప్రకటన వెలువరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట సమితి కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలో పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని జర్నలిస్టుల సమక్షంలో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రభుత్వ ప్రకటన చేపిస్తానని చెప్పి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని, అక్టోబర్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని, ఎన్నికల ప్రచార సభలో యాదగిరిగుట్ట, ఆలేరు లో జరిగిన బహిరంగ సభలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికలు జరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎటువంటి స్పందన లేదని ఈ విషయంలో ఎమ్మెల్యే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఇప్పటికీ ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని, ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఆలేరు డివిజన్ ఏర్పాటుపై అధికారికంగా ప్రకటన చేపించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపక్షంలో పెద్ద ఎత్తున రెవెన్యూ డివిజన్ సాధనకై ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేవరకు విశ్రమించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, కెమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, పంగ రవి, మల్ రెడ్డి సంబి రెడ్డి, మొరిగాడి శ్రీశైలం, ఎండి సలీం, కామిటికరి అశోక్, కటకం రవి, సముద్రాల సత్యం, బెతి కృష్ణ హరి, అయిత వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 10వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వంట చేసేందుకు అవసరమైన గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్ర లాంటి సంస్థలకు అప్పగించరాదని చెప్పారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కరీమున్నీసా,మంగ, సైదమ్మ,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## తడకమళ్ళలో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని భూమి లేని దళితులకు పంచాలి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం లోని 719 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి ని తక్షణమే నిరుపేదలైన భూమిలేని దళితులకు పంచాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం అట్టి భూములను పరిశీలించి మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల పొలం ఇస్తానని మొండి చేయి చూపిందన్నారు.ఈప్రభుత్వమైన భూమి లేని దళితులకు ఎటువంటి ఇబ్బందులు సృష్టించకుండా తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూములను పంచాలని వారు కోరారు. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూములను పేదలకు పంచుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి రవినాయక్,శాఖ కార్యదర్శి జిల్లా నగేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సుధాకర్,మచ్చ వెంకన్న, జిల్లా సైదులు,మచ్చ మైసయ్య, బొజ్జ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా సాగిన మున్సిపల్ సమావేశం

**పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిన చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు**

**ఏకపక్ష తీర్మాణానికి నిరసనగా,పోడియం ముందు బైఠాయించిన,విపక్ష కౌన్సిలర్లు**

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణ పురపాలక అత్యవసర,కౌన్సిల్ సమావేశం సోమవారం మున్సిపాలిటీ చైర్మన్,పోతం శెట్టి వెంకటేష్వర్లు కమిషనర్,రామాంజుల అధ్యక్షతన,వాడి వేడిగా జరిగింది.ఈ కౌన్సిల్ సమావేశం లో ఎజెండా లో పొందు పర్చిన 37,అంశాలకు





సమావేశం లో చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిల్ భువనగిరి,పట్టణం లోని అన్ని వార్డుల,అభివృద్ధి, కొరకు 3కోట్ల,రూపాయలతో అభివృద్ధి చేయుటకు తీర్మానం చేయడం జరిగిందని,అన్నారు.అంతే కాకుండా టై బజార్ అదనంగా మరో 7,నెలలు వసూలు చేసుకొనుటకు అవకాశం కల్పించడం,జరిగిందని అలాగే ఆర్,బి,నగర్ కమాన్ రోడ్డు సమస్య పరిష్కారం కొరకు భూ సేకరణ,చేయుటకు,తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.ఈ కౌన్సిల్ తీర్మానం లో అధికార,ప్రతిపక్ష కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

నాంపల్లి,జులై,22(ప్రజాజ్యోతి):మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు అసిస్టెంట్ వంట మనుషుల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి గురువా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి విద్యార్హత కలిగినటువంటి, వంటచేయు అనుభవం కలిగిన, మహిళా అభ్యర్థుల నుండి అసిస్టెంట్ కుక్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ నెల 23నుండి 25న సాయంత్రం 5.00 గంటల వరకు కేజీబీవీ నాంపల్లి పాఠశాల నందు ఆసక్తి కలిగి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని, వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరిపి మండల త్రి సభ్య కమిటీ ద్వారా ఎంపిక చేయబడునని మండల విద్యాధికారి తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): విద్యారంగం, సంక్షేమ వసతి గృహాలను నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజుల గడుస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు, దుప్పట్లు ట్రంక్ పెట్టెలు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు బయట కొనుక్కోలేక ఇబ్బందులు




పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు వెంటనే దుప్పట్లను యూనిఫామ్ లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దోమల బెడద ఎక్కువగా ఉన్నందున వసతి గృహాలలో శానిటైజర్లు, దోమతెరలు అందించడంతోపాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఏళ్ల తరబడి నత్తనడుగున సాగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని,గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాల భవనాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అద్దె ఇల్లులో కొనసాగుతున్న వసతి గృహాలకు వెంటనే ప్రభుత్వ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్, కుర్ర సైదా నాయక్, న్యూమాన్, వీరన్న, సంపత్, ప్రసన్న, నాగ పుష్ప, మణి, వంశీ, రవి, శ్రీకాంత్, దత్తు, వెంకటేష్, కావ్య, స్పందన,శిరీష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులబారిన వారికి తక్షణ వైద్య సాయం అందించాలి

**మున్సిపల్ కమిషనర్**



మిర్యాలగూడ, జూలై 22,( ప్రజా జ్యోతి ): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో డాక్టర్లు ఎఎన్ఎంలు , ఆశావర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో దోమల నివారణ చర్యలు తాము చేపట్టామని ఆయన తెలిపారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్య క్రమం చేయడం జరిగిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, మురికి గుంతల్లో ఆయిల్ భాల్స్ వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు అతిసార,డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన పడితే వెంటనే వైద్యసహాయమందించాలనిఆయన కోరారు.సమావేశం లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు నిపుణ, సంజయ్,సిహెచ్ఓ ప్రభాకర్, విద్యుత్ ఎఇ వెంకట్రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, మెప్మా టీఎంసి భక్కయ్య, సిఓఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఉద్యోగులకు పన్ను మినహాయింపు పది లక్షలకు పెంచాలి

**బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**

మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ఉద్యోగులకు పన్ను మినహాయింపును పెంచాలనీ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ కోరారు. సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ గత పదేండ్ల నుండి పన్ను మినహాయింపును పెంచకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు లక్షల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వ తీసుకువచ్చిన పన్ను విధానం ఇంకా అమలు పరచడం దారుణమన్నారు. వస్తువుల ధరలు పెరగడంతో వేతనాలు పెరిగాయని ఆ మొత్తంలో పన్ను మినహాయింపుపెంచకపోవడంతో ఉద్యోగ,ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు.ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లోనైన మినహాయింపు పెంచి ఉద్యోగ,ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని సూచించారు.కార్యక్రమంలో శ్రీను నాయక్, సైద,లాస్కర్, మక్ల నాయక్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తాం**



జూలై 22 ప్రజా జ్యోతి ప్రజాజ్యోతి పెద్ద అడిచర్లపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచింది అని శాసనసభ్యులు బాలునాయక్ అన్నారు పీఏపల్లి మండల కేంద్రంలోని సోమవారం రోజు అజ్మపురం గ్రామపంచాయతీలో గ్రంధాలయాన్ని ప్రారంభించి మరియు నక్కలపెంటతండా గ్రామపంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేశారు అనంతరం పీఏపల్లి మండలంలో నీ కోపరేటివ్ సొసైటీ లో నూతనంగా 22 లక్షల 58 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన గోదాములను ప్రారంభించి అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు కాంగ్రెస్ ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేసిందని రాబోయే రోజులలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు ప్రతిపక్ష పార్టీలు రైతుబంధు రాదు అని రుణమాఫీ కాదని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మాట ఇస్తే తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ది అని రుణమాఫీ అపోహలు వద్దని అన్నారు ఈ గోదాములను రైతులకు సంబంధించి ఎరువుల గాను మందు బస్తలకు ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి మాటను చిత్తశుద్ధి నిలబెట్టుకోవడానికి ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలిపారు ఎన్నికలలో ఏవైతే హామీలు ఇచ్చినామో అన్ని నెరవేరుస్తామని ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలలు మాత్రమే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆనాడు రాజశేఖరరెడ్డి అహంలో రుణమాఫీ జరిగిందని మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ని రుణమాఫీ జరుగుతుందని అన్నారు రైతులకు సంబంధించి రుణమాఫీ జరగకపోతే మండలంలోని మండలంలోని వ్యవసాయ శాఖ అధికారి అందరికీ అందుబాటులో ఉంటూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వాన్ని చేరవేసి నిజమైన అర్హులకు అందరికి రుణమాఫీ జరుగుతుందని అన్నారు ఏదైనా సందేహాలు ఉంటే నల్గొండ జిల్లా వ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్ 7288800023 తమ సమస్యలను నేరుగా చెప్పుకోవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి అతిథిగా నల్గొండ డిసిసి బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు కిరణ్ కుమార్ హాజరయ్యారు తమ మండలానికి కావాల్సిన రెండు కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి సతీష్ చైర్మన్ మణిపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి వైఎస్ ఎంపీపీ నరసింహ యాదగిరి రాజశేఖర్ రెడ్డి సాయి డైరెక్టర్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓబీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్, రూరల్ అధ్యక్షుడు శ్రీ రోజు శ్రీకాంత్ చారి ల



ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలుపరచాలని, కురుమ గొల్లలకు రెండో విడత గొర్ల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని, విద్యార్థులకు స్కాలర్షిప్పు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేసినట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో ఆయన వెంట ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ నరేందర్, ఉపాధ్యక్షుడు మురళి, కార్యదర్శి సుంకరి సృజన్, సీనియర్ నాయకుడు ఎలగందుల సురేష్, మద్దెల వెంకటేష్, సిద్ధులు తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన సన్మానం

ప్రజా జ్యోతి: తిప్పర్తి పాఠశాలలో దశాబ్ద కాలానికి పైగా విద్యాబోధన చేసి ఎందరో విద్యార్థుల అభ్యున్నతి కృషిచేసి గ్రామస్తుల ప్రశంసలు అందుకోవడం పనితీరుకు నిదర్శనమని ప్రధానోపాధ్యాయులు ఎన్ జయ రాములు అన్నారు. మండలంలోని కేశరాజుపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పద్మావతి, వెంకటేశ్వర్లు, వెంకట్ రాజు, శ్రీలక్ష్మి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి లకు సోమవారం పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు కలిసి శాలువా, పూలమాలలు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయ రాములు మాట్లాడారు. సర్వీసులో



సగభాగం ఇక్కడి పాఠశాలలో పనిచేసి ఉత్తమ విద్యా బోధన అందించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలందుకోవడం వారి జీవితాల్లో మర్చిపోలేని ఘటనగా పేర్కొన్నారు. అనంతరం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను చూసి విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు. విద్యార్థులు ఒక్కొక్కరుగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాములు, సులోచన, కరుణ, సతీష్ కుమార్ సునీత కృష్ణ జ్యోతి మహేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సౌజన్య, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## 24న నాంపల్లిలో విద్యుత్ గ్రీవెన్స్ డే

నాంపల్లి,జులై,22(ప్రజాజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలపై నాంపల్లి పట్టణంలో గల విద్యుత్ కేంద్రంలో ఈనెల 24న సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రాసెల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఏడిఇ ఆపరేషన్ నాంపల్లి సాగర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి హాజరయ్యేవారు కరెంటు బిల్లు,రసీదు మరియు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. ఈనెల 24న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించబడు తుందన్నారు. నాంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నాంపల్లి, గుర్రం పోడు, చింతపల్లి, మర్రిగూడ మండలాల విద్యుత్ వినియోగదా రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## ఉద్యోగులకు పన్ను మినహాయింపు పది లక్షలకు పెంచాలి

**-బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**



మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ఉద్యోగులకు పన్ను మినహాయింపును పెంచాలనీ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ కోరారు. సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ గత పదేండ్ల నుండి పన్ను మినహాయింపును పెంచకపోవడంతో ఉద్యోగ, ఉపాద్యాయులు లక్షల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వ తీసుకువచ్చిన పన్ను విధానం ఇంకా అమలు పరచడం దారుణమన్నారు. వస్తువుల ధరలు పెరగడంతో వేతనాలు పెరిగాయని ఆ మొత్తంలో పన్ను మినహాయింపు పెంచకపోవడంతో ఉద్యోగ,ఉపాద్యాయులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు.ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లోనైన మినహాయింపు పెంచి ఉద్యోగ,ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని సూచించారు.కార్యక్రమంలో శ్రీను నాయక్, సైద,లాస్కర్, మక్ల నాయక్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన సన్మానం

ప్రజా జ్యోతి: తిప్పర్తి: పాఠశాలలో దశాబ్ద కాలానికి పైగా విద్యాబోధన చేసి ఎందరో విద్యార్థుల అభ్యున్నతి కృషిచేసి గ్రామస్తుల ప్రశంసలు అందుకోవడం పనితీరుకు నిదర్శనమని ప్రధానోపాధ్యాయులు ఎన్ జయ రాములు అన్నారు. మండలంలోని కేశరాజుపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పద్మావతి, వెంకటేశ్వర్లు, వెంకట్ రాజు, శ్రీలక్ష్మి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి లకు సోమవారం పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు కలిసి శాలువా, పూలమాలలు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జయ రాములు మాట్లాడారు.



సర్వీసులో సగభాగం ఇక్కడి పాఠశాలలో పనిచేసి ఉత్తమ విద్యా బోధన అందించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలందుకోవడం వారి జీవితాల్లో మర్చిపోలేని ఘటనగా పేర్కొన్నారు. అనంతరం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను చూసి విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు. విద్యార్థులు ఒక్కొక్కరుగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాములు, సులోచన, కరుణ, సతీష్ కుమార్ సునీత కృష్ణ జ్యోతి మహేశ్వరి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సౌజన్య, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

తిరుమలగిరి జూలై 22( ప్రజా జ్యోతి) : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఈరోజు సెషన్ కోర్టు జడ్జి రోజా రమణి క్రైమ్ నెంబర్ 21/2018 %బ/ం 448, 323,504,506 ఖ్రాజ% మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నేరస్తుడగు కొండ మధు తండ్రి బిక్షపతి విలేజ్ తిరుమలగిరి కి ఆరు నెలలు జైలు శిక్ష మరియు 3000 రూపాయల జరిమానా విధిస్తూ శిక్ష ఖరారు చేయనైనది ఇట్టి కేసులో పిపి దర్శనం నరసింహ మరియు ఇన్విస్టిగేషన్ అధికారి ఎం నాగేశ్వరరావు అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పి జి రవి , నాగారం సిఐ రఘువీర్ రెడ్డి ,తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్, కోర్టు లైజన్ ఆఫీసర్ పి సైదులు , కోర్టు డ్యూటీ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ భాస్కర్ ను జిల్లా ఎస్పీ

# చట్టాలపై న్యాయవాదులు ఎప్పుడు అవగాహన కలిగి ఉండాలి

**-సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ జిట్టా శ్యామ్ కుమార్**



హుజూర్ నగర్ జూలై 22(ప్రజా జ్యోతి): చట్టాలపై న్యాయవాదులు ఎప్పుడు అవగాహన కలిగి ఉండాలనీ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ బార్ సంయుక్త కార్యదర్శి నగేష్ రాథోడ్ అధ్యక్షతన నూతన అడ్వకేట్ గా అజ్మీరా చందు పరిచయ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి అనేది అత్యంత క్రమశిక్షణతో అంకితభావంతో చేసే వృత్తి అని, న్యాయవాదులు కష్టపడి పనిచేస్తే ఫలితం అదే వస్తుంది అని నూతన చట్టాల మీద న్యాయవాదులు ఎప్పుడూ అవగాహన కలిగి ఉండి కక్షిదారులకు న్యాయం చేసే విధంగా వృత్తిలో రాణించాలని, తర్వాత గుర్తింపు అనేది దానంతట అదే వస్తుంది అని పేర్కొన్నారు.జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ యువ న్యాయ వాదులు బాగా కష్ట పడి పని చేస్తూ ప్రాథమిక వర్క్ యందు అవగాహనా కలిగి ఉండాలని, న్యాయవాద వృత్తి అనేది ఒక విధంగా కత్తి మీద సాము లాంటిదని ఈరోజు సమాజంలో అత్యధికంగా గౌరవింపబడుతున్న వృత్తి కూడా న్యాయవాద వృత్తి అని, న్యాయవాద వృత్తిలో ఎత్తుపల్లాలు సహజమని, పట్టుదల కృషితో పని చేస్తే ఉత్తమైన న్యాయవాదిగా నిలిచే అవకాశం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సీనియర్ సివిల్ జడ్ కోర్ట్ ఏ జి పి నట్టే సత్యనారాయణ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సురేష్ నాయక్ గోపాలకృష్ణమూర్తి, జుట్టు కొండ సత్య నారాయణ ,ధనగాని యాదగిరి, రమణ రెడ్డి,వట్టి కూటి అంజయ్య,శ్రీనివాస రావు, శంకర్, కొట్టు సురేష్, సుంకర ప్రదీప్తి,మద్దుల నాగేశ్వరావు, సుంకరి క్రాంతి కుమార్ ,జుట్టు కొండ సంధ్య,నాగార్జున,, రాముడు, నాగూర్ బాషా, మహేష్,మోహన్, పసుపులేటి వీరు,తదితరులు పాల్గొన్నారు.

# దాశరధి జీవితం నేటి యువతకు ఆదర్శం



హాలియా,జులై22(ప్రజా జ్యోతి) : దాశరధి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.ప్రజా కవి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత దాశరధి కృష్ణమాచార్య జయంతి కార్యక్రమాన్ని సోమవారం హాలియా బస్టాండ్ సెంటర్ లో సాయంత్రం. పి ఆర్ టి యు తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడి జైలు జీవితం గడిపిన గొప్ప ప్రజా కవి దాశరధి కృష్ణమాచార్య అని అన్నారు.దాశరధి కృష్ణమాచార్య తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలను చైతన్యం చేసిన ప్రజా గొంతుకని,నా తెలంగాణ కోటి రతనాల వీణ అని,తాడిత పీడిత ప్రజలను అన్ని వర్గాల ప్రజలు చైతన్యం చేసిన గొప్ప పోరాటయోధుడని నేటి యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొంగరి సత్యనారాయణ,నెమలి వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు మందా సైదులు రావు,మారం రవీందర్,మేదరి దేవేందర్,మొక్కపరుశురాం గౌడ్, కూన్ రెడ్డి సైదిరెడ్డి,ఆకురాతి అమృతయ్య,జంగాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రమాద ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలి

**బోలగాని**




రాజాపేట జూలై 22 (ప్రజా జ్యోతి ): రాష్ట్రంలోని కల్లుగీత వృత్తిలో ప్రమాదాల గురైన మరణాలు సంభవించిన కల్లుగీత కార్మికులకు ఇచ్చే ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజున రాజపేట పట్టణంలోని రహదారి బంగ్లాలో సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు ఇచ్చే ప్రమాద ఎక్స్ గ్రేషియా 5 లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతున్నామని యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను వెంటనే అందించాలని. అదేవిధంగా గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని. ప్రతి గీత కార్మికుడికి 2 లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని. ప్రతి సొసైటీ కి 5 ఎకరాల భూమి ఇవ్వాలని. నందనంలో నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని. గౌడ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని. పతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని. తాడి కార్పొరేషన్ కు వెయ్యికోట్ల రూపాయలు కేటాయించి గీత కార్మికుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గత ప్రభుత్వం గీత కార్మికులకు కొన్ని సౌకర్యాలు కల్పించిన వారు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చకపోవడంతో గీత కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వచ్చిందని ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి గీత కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. మండల కమిటీ సమావేశంలో స్థానిక మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్. రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ. మాజీ ఎంపీటీసీ బుడిగే పెంటయ్య. మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య. మండల నాయకులు సంధిల్ల భాస్కర్ గౌడ్. పల్లె సంతోష్ గౌడ్. నెమీలె కేదారి గౌడు. సిల్వర్ బాల్రాజ్ గౌడ్. భీమ గాని గోపాల్. కళ్లెం పాండు. కోరి కొప్పుల బాబు. బత్తిని బాలరాజు. బాల సిద్దులు. పాండవుల ప్రభాకర్. జల్లా సత్యం. బొంగుని నర్సింహ్మా. జిల్లా వెంకటేష్. బిక్షపతి. గుడిసెల వెంకటేష్. రంగ నరేష్. నీల నగేష్ తదితరులు పాల్గొన్నారు.తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, పాల చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, బోలగాని జయరాములు గౌడ్ లను సత్కరించారు.

# విద్యార్థి చెయ్యి విరిగిన పట్టించుకోని రాజాపేట సాంఘీక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్




రాజాపేట జులై 22 (ప్రజా జ్యోతి) తెలంగాణా శాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల,రాజాపేట లో 8వ తరగతి చదువుతున్న మోడే గోవిందులు కుమారుడు మోడే వినయ్ కి జూన్ 29వ తారీఖున కింద పడి ఎడమ చేయి పాక్చర్ అయి వినయ్ బాధపడుతూ తమ క్లాస్ టీచర్ కి చెబితే పట్టించుకోకుండా ఉంటే, హెల్త్ మేడం కి చెప్పగా ఆమె జానుడు బాం రాసుకొని పడుకో అని సలహా చెప్పరాని, కనీసం పిల్లవాడు బాధపడుతున్నాడు ఏమైందో ఏమిటో అని పిల్లవాని పేరెన్స్ కి కూడా ఇన్ఫోర్మేషన్ ఇవ్వక పోవటం వారికి పిల్లల పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అనేది తేట తెల్లం అవుతుందని విధ్యార్థుని తండ్రి మోడే గోవిందు ఆవేదన వ్యక్తం చేశారు.రెండవ రోజు చేయి వాచి జ్వరం తో పిల్లవాడు ఏడుస్తూ పాఠశాల లో ఇంటర్మీడీయటు విధ్యార్థి ఫోన్ తో తన తండ్రి కీ ఫోన్ చేసి తన పరిస్థితి తెలుపగా వినయ్ తండ్రి వెంటనే వెళ్లి పిల్లవాని పరిస్థితి చూసి ప్రిన్సిపాల్ ని అడిగితె హెల్త్ మేడం చూడాలి కదా ఆమె ఏమి చేస్తున్నది. ఆమెకు పోయి చెప్పు అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడని ఆవేదన వ్యక్తం చేశారు, వినయ్ ని ఎముకల హాస్పిటల్ లో చూపించి ఎక్సరే తీయిస్తే ఎముక చిట్లిందని కట్టు కట్టి మందులు ఇవ్వటం జరిగిందని, వినయ్ ఇంటికి వచ్చి అనాటి నుండి నేటి కీ 24రోజులు అవుతున్న కనీసం స్కూల్ నుండి ఫోన్ చేసి అడిగినోళ్లు లేరని ఆయన ప్రజా జ్యోతి విలేకరులతో ఫోనులో తెలిపారు.ఇకనైన ఉన్న తాధికారు కళాశాల ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోని విధ్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## అక్రమనకు గురైన వరద కాలువ నీట మునిగిన రైతుల పొలాలు



నాగారం జూలై 22 ప్రజా జ్యోతి.: నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లి గ్రామ శివారులో ఊరకుంటకు వరద నీళ్లు వెళ్లే వరద కాలువ ఆక్రమణకు గురవడంతో రోడ్డుకు ప్రక్కన ఉన్న రైతుల పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో మాచిరెడ్డిపల్లె నుండి వర్ధమానుకోట కి వెళ్లే రోడ్డు ప్రక్కన తాడోజు శ్రీకాంత్ రాజ్ కొనుగోలు చేసిన భూమిలో నుండి ఎన్నో ఏళ్లుగా ఊరకుంటలోకి వరద నీళు వెళ్లడానికి ఉన్న కాలువను ఆక్రమించుకొని మట్టి పోసి పూడ్చి వేయడంతో కుంటలోకి వెళ్ళవలసిన వరద నీరు రోడ్డు వెంట ఉన్న రైతుల నిలిచి మరో కుంటాను తలపిస్తూ ఉన్నాయని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. పంట పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో సాగుకు అనుకూలించక రైతులు ఆందోళన చెందుతున్నారు. జీవనాధారం పొందడానికి ఉన్న ఒకే ఒక్క పొలం నీటిలో మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచక బిక్కు బిక్కుమంటు కూర్చున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నాలుగు రోజులు గడిచినప్పటికీ అధికారులు పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని ఊరకుంటలోకి మళ్లించకపోతే భారత రైతులందరూ ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపి రైతుల్ని ఆదుకోవాలని వారు కోరారు. వరద నీరుతో పొలాలు మునిగిన రైతులు ఈదుల అంబేద్కర్ ఈదుల శ్రీనివాసులు బుషిపాక చిన్న సోమయ్య బుషిపాక ఎల్లయ్య ఈదుల వెంకటేశ్వర్లు ఈదుల మనమ్మ తదితరులు ఉన్నారు.

## గొర్రెల యూనిట్ల డిడిలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు గొర్ల కాపరుల సంఘం నాయకుల వినతి

**జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న గొర్ల కాపరుల సంఘం నాయకులు.**

ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): గొర్ల యూనిట్ల కోసం చెల్లించిన డీడీలను ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా 2023లో 17 మండలాలకు చెందిన 500 మంది చెల్లించిన రెండు కోట్ల పద్దెనిమిది లక్షల 75 వేల రూపాయల విలువైన డీడీలను తమకు తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్లు ఆలేరు బీరప్ప గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు జల్లి నర్సింలు విలేకరులకు తెలిపారు. గత ప్రభుత్వం హయాలో ఒక్కో యూనిట్కు 43 వేల 750 రూపాయల చొప్పున 500 మంది చెల్లించిన డీడీలను చెల్లించామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తమ యూనిట్లను నిలిపివేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి గొల్ల కురుమలకు యూనిట్లు అందజేస్తామని అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా తమ మాటను పట్టించుకోవడం లేదని, అప్పులకు తెచ్చిన రూపాయలకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, దీనికి తోడు గొర్రెల యూనిట్లను ప్రభుత్వం నిలుపుదల చేయడంతో మొరిగే నక్కపై తాటిపండు పడ్డ చందనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డీడీలు తిరిగి ఇవ్వాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చీర శ్రీనివాస్, మండల రామ్మూర్తి, జింకల భరత్ యాదవ్, చిన్నం రమేష్, మచ్చ బాలయ్య, జూకంటి బీరప్ప, బంద్రు బీరుమల్లు, చిమ్మి భానుచందర్ తదితరులు ఉన్నారు





## ప్రజా పోరాటాల సారధి సిపిఐ పార్టీ

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి.**

కొండమల్లేపల్లి,జూలై 22ప్రజా జ్యోతి: ప్రజా సమస్యల పరిష్కార కోసం సిపిఐ వారధిగా నిలిచి పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొండమల్లేపల్లి సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ రంగానికి వత్తాసు పలుకుతూ లక్షలాదిమంది కుటుంబాలను రోడ్డుపాలు చేశారని ఎద్దేవా చేశారు. కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి పెట్టుబడు దాలకు అనుకూలంగా మార్చడం విచారకరమని అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎర్రజెండ అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజా సమస్యలే ఎజెండాగా సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు .ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని విద్యారం గానికి అధిక నిధులు కేటాయించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు ఎన్ రామస్వామి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మండల సహాయ కార్యదర్శి శేఖరాచారి తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి**



కోదాడ టౌన్ జూలై 22 ( ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణాలు మాఫీ చేయడంతో గుడిబండ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల సీతారామరెడ్డి,అమరనాయిని వెంకటేశ్వరరావు, ఈర్ల నరసింహారెడ్డి, నవరత్నం రెడ్డి, కుక్కడుపు నాగరాజు, కుక్కడపు సైదులు, పులి రాజారావు,పరిమి శ్రీను, హసన్ అలీ తదితరులు పాల్గొన్నారు

# బిసి డిక్లరేషన్ కోసం



యాదాద్రి భువనగిరి. జూలై 22 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి: భువనగిరి లో ఈరోజు నిర్వహించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ల అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా ఎమ్మార్వో కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ గారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గారు, పట్టణ అధ్యక్షులు బలరాం గారు, ఉమా శంకర్ గారు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు ఉషా కిరణ్ గారు, ప్రధాన కార్యదర్శి కల్లూరి జహంగీర్, ఉపాధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు మట్ట ఆంజనేయులు, నాగరాజు, సాయికిరణ్, రాకేష్, సన్నీ ,తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి తాగుడుకు అలవాటు పడి కటకటాలపాలు

కోదాడ టౌన్ జూలై 22 ( ప్రజా జ్యోతి): గంజాయి వ్యాపారం పై పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం చిలుకూరు పోలీసు స్టేషన్ లో బేతవోలు లో గంజాయి కొంటూ పట్టుబడ్డ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు వెల్లడించారు. పెదవులు కు చెందిన గుండు గోపి బత్తిని వెంకటేశ్వర్లు, గుండు రాజేష్ కొలిమి శివ పెన్పహాడ్ మండలం మాసారం కు చెందిన బొమ్మ కంటి గోపి ,పేరంశ్రీకాంత్ లు గంజాయి తాగటానికి అలవాటు పడి స్నేహితులుగా మారారు. కాగా వీరులు గుండు గోపి బొమ్మ కంటి గోపీలు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బాప వద్ద గత జూన్ నెల 29న ఒడిస్సా వెళ్లి కేజీ ₹2000 చొప్పున రెండున్నర కేజీల గంజాయి బేతాళుకు తెచ్చారు అందులో ఒక కేజీ బొమ్మ కంటి గోపి తీసుకెళ్లగా మిగిలింది గోపీ బేత వోలు లో తాను తాగుతూ మిగిలింది 1080 గ్రాములు గుండు రాజేష్, బత్తిని వెంకటేశ్,కొలిమి శివ, పేరం శ్రీకాంత్ లకు ఫోన్ చేయగా వారు గోపీ ఇంటికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చిలుకూరు పోలీసులు సోమవారం పట్టు కున్నట్లు తెలిపారు.నిందితుల వద్ద నుండి 20600 రూ.ల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కాగా బొమ్మకంటి గోపీ పరారీ లో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలోసిఐ రజిత రెడ్డి,ఎస్ ఐ రాంబాబు,సిబ్బంది వెంకటేశ్వర్లు,వీర స్వామి,నగేష్ ఉన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గం లో 258 కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేవిదంగా కృషి చేయాలి**

**మాజీ మంత్రి,సూర్యాపేట నియోజక వర్గం శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 22(ప్రజాజ్యోతి): పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ గొప్ప వరంగా మారిందని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట నియోజకవర్గం లో సూర్యాపేట మున్సిపాల్టీ, రూరల్ మండలం లో 166 అలాగే చివ్వేంల మండలం లో 92 కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సంబంధించిన 258 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మున్సిపల్ చైర్ పర్సన్ పి అన్నపూర్ణ,వైస్ చైర్ పర్సన్ కిషోర్ లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో లబ్ధిదారులకి ఇచ్చారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని ఆదిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ని ఇస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని సూర్యాపేట నియోజకవర్గం లో 258 మందికి 2,58,29,928 విలువ గల చెక్కులను లబ్ధిదారులకి ఈ సందర్బంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల యూనిట్ల డిడిలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు గొర్ల కాపరుల సంఘం నాయకుల వినతి

**జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న గొర్ల కాపరుల సంఘం నాయకులు.**



ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి): గొర్ల యూనిట్ల కోసం చెల్లించిన డీడీలను ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా 2023లో 17 మండలాలకు చెందిన 500 మంది చెల్లించిన రెండు కోట్ల పద్దెనిమిది లక్షల 75 వేల రూపాయల విలువైన డీడీలను తమకు తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్లు ఆలేరు బీరప్ప గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు జల్లి నర్సింలు విలేకరులకు తెలిపారు. గత ప్రభుత్వం హయాలో ఒక్కో యూనిట్కు 43 వేల 750 రూపాయల చొప్పున 500 మంది చెల్లించిన డీడీలను చెల్లించామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తమ యూనిట్లను నిలిపివేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి గొల్ల కురుమలకు యూనిట్లు అందజేస్తామని అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా తమ మాటను పట్టించుకోవడం లేదని, అప్పులకు తెచ్చిన రూపాయలకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, దీనికి తోడు గొర్రెల యూనిట్లను ప్రభుత్వం నిలుపుదల చేయడంతో మొరిగే నక్కపై తాటిపండు పడ్డ చందనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డీడీలు తిరిగి ఇవ్వాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చీర శ్రీనివాస్, మండల రామ్మూర్తి, జింకల భరత్ యాదవ్, చిన్నం రమేష్, మచ్చ బాలయ్య, జూకంటి బీరప్ప, బంద్రు బీరుమల్లు, చిమ్మి భానుచందర్ తదితరులు ఉన్నారు

# జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**రెగ్యులర్ పనులతో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయొద్దు**

**పరిపాలన పట్ల, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పనివేళల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



నల్లగొండ జులై 22(ప్రజాజ్యోతి): జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. విధులలో సమయపాలన పాటించాలని పనిలో నాణ్యత ఉండాలని అన్నారు. రెగ్యులర్ పనులతో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని, పనిలో నాణ్యత ఉండేలా చూడాలని, పరిపాలన పట్ల, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పనివేళల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని, ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని అన్నారు. కాగా ఈ సోమవారం సైతం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెన్షన్లు, భూముల సర్వే, సదరం సర్టిఫికెట్లు, భూముల వ్యవహారాలు వ్యక్తిగత విషయాలు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులను సమర్పించారు. ఆశ వర్కర్లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, మండల, గ్రామ స్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులు వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారం పై పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని, ఒక వేళ పిర్యాదు పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలను తెలియజేయాలని అన్నారు. సోమవారం (96)ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు.ఇందులో రెవెన్యూకు సంబంధించి 53 రాగా తక్కిన 43 వివిధ అంశాలకు సంబంధించి ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## శ్రామికుల సంక్షేమానికి కృషి చేయాలని గడ్డం ప్రసాద్‌కు వినతి

నాగారం జూలై 22 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో శ్రామికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ సోమవరం తెలంగాణ రాష్ట్ర శాసనసభ అధ్యక్షులు గడ్డం శివప్రసాద్ ను సూర్యాపేట జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమంపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్మికుల కనీస వేతన చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి కార్మిక శ్రామిక కుటుంబాల్ని ఆదుకోవాలని కోరారు.



## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**పిల్లల తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని యాజమాన్యం**




తిరుమలగిరి జులై 22 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఫాతిమా స్కూల్ యాజమాన్యానికి స్కూల్ వాహనంలో సామర్థ్యానికి మించి పిల్లల్ని ఎక్కిస్తున్నారని పిల్లల్ని ఎక్కువగా ఎక్కించడం తో స్కూలు బస్సు రిపేర్లకు గురి అవుతుందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు. సోమవారం అనంతరం గ్రామ సమీపంలో స్కూల్ బస్సు స్టీరింగ్ విరిగిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి పెను ప్రభావం నుండి తప్పించారు పలుమార్లు స్కూలు యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పిల్లల్ని బడికి పంపించాలంటేభయంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా యాజమాన్యం గుర్తించి మంచి ఫిట్నెస్తో ఉన్న కొత్త బస్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.రోడ్డు రవాణా సంస్థ వారు తనిఖీలు విస్తృతంగా చేపట్టి ఫిట్నెస్ లేని బస్సులను యజమాన్యం తీసివేలా చర్యలు చేపట్టాలని, లేనియెడల సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జూలై 22 (ప్రజా జ్యోతి)... జిల్లా ప్రతినిధి : మోత్కూర్..... యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జడంగి ప్రారంభించారు ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి 525 మంది విద్యార్థులు కలెక్టర్ హనుమంత్ కే జడంగి మాట్లాడుతూ మనము రావడానికి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు చొరవ తీసుకొని నిర్వహించిన కార్యక్రమానికి రావడం సంతోషకరమని అన్నారు ఎడ్యుకేషన్ అనేది చాలా ముఖ్యమైనది ప్రభుత్వం చాలా ముఖ్యమైనదని కూడా అన్నారు ఎడ్యుకేషన్ కోసం గవర్నమెంట్ చాలా కొత్త కొత్త పథకాలు తీసుకురావడం జరిగింది మీకు సకాలంలో మహిళా సంఘాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం జరిగిందని అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా తాగినీటి గురించి మరుగుదొడ్ల గురించి విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు పదవ తరగతి విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను మన అందరికీ తెలుసు 20 20 ఒక మనకు ఒక కరోనా లాంటి మహమ్మారి వచ్చింది కొన్ని గ్రామాల్లో తిరిగినప్పుడు చాలామంది పిల్లలు అడిగేవారు మ్యారేజ్ ఈసారి మీకు కరోనా ఉంది కదా స్కూల్ లేవు ఎలా ఉంటుందంటే వారు చాలామంది చెప్పేవారు చాలా మంచిగా ఉంది అనేవారు కానీ ఆ సంవత్సరం మీకు ప్రత్యేక త ఏమిటంటే అందరూ కూడా పాస్ అయిపోయారు ఇప్పుడైతే మీకు రెగ్యులర్ ఉంటుంది కాబట్టి మీరు చదవాల్సి ఉంటుంది ఈ విధంగా మీరు స్టేన్ తీసుకొని అవకాశం ఉంటుంది దీనిపైన మరి మీరు మీకు మీరు కూడా మంచిగా చదవాలి అని మీకు కోరుకుంటూ ఈరోజు ఒక మంచి కార్యక్రమం తో మనకి సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ వ్యూ అదే విధంగా మీరు ఒక టెక్నాలజీని మనం స్కూల్లో తీసుకువచ్చిన ఎమ్మెల్యే గారు వారి సొంత కృషి టి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తూ మనకి మీ క్వాలిటీ ఎడ్యుకేషన్ పైన నిరంతర సమస్య చేస్తూ సమీక్షిస్తున్న గౌరవ ఎమ్మెల్యే గారికి కూడా ఈ కార్యక్రమం పెట్టినందుకు సంవత్సరంలో ఉన్న స్టూడెంట్స్ పైన ప్రత్యేకించి దృష్టి పెడుతూ వారికి అవసరం ఉంటే ఎక్స్ట్రా క్లాసెస్ నేర్పిస్తూ మంచిగా రిజల్ట్ వచ్చేటట్టు ప్రయత్నం చేయాలని వారికి కూడా మేము ఆదేశిస్తున్నాము ఈ కార్యక్రమం మంచి కార్యక్రమం పేరుతో నాకు పిలిచినందుకు ఈ రోజు నాకు అవకాశం ఇచ్చినందుకు ఆర్గనైజర్ కి చాలా ధన్యవాదాలు స్టూడెంట్స్ కి చాలా శుభాకాంక్షలు థాంక్యూ ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యం కోసం ప్రయాణం చేయడం జరిగింది. ఆ ప్రయాణం కూడా సక్సెస్ నాకు అవకాశం రాకపోవచ్చు కానీ 60 ఏళ్లుగా వేలాదిమంది అమరులైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అందులో భాగమైన నేను సగరవంగా చెప్పుకోగలరు సరే ఉద్యమం ఇవన్నీ నడిచి మన రాష్ట్రం మనకు వచ్చింది మన పాలన మనకు వచ్చింది మన అభివృద్ధి మన చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నది నేను 2016లో స్టేట్ వేరొకరు సారి చైర్మన్ అయినను అడ్డగురు స్కూలు గర్ల్స్ స్కూలు అవుతుందో ఆ గర్ల్స్ స్కూల్ మొట్టమొదటి జిల్లా లక్ష రూపాయలు లైబ్రరీకి ఇవ్వడం జరిగింది. ఇమ్మడి గోపన్న ఫోన్ చేసినాడు చేసి లక్ష రూపాయలు ఇస్తే తీసుకో కోపన్న తీసుకొచ్చి మొత్తం సీసీ కెమెరాలు పెట్టమని చెప్పిన అది నేను నా బాధ్యతగా ఈ స్కూలు స్టూడెంట్ గా స్థానిక ఎమ్మెల్యేగా ఈ ప్రాంతం బిడ్డగా ఆ బాధ్యత గుర్తించిన గుర్తించి పని చేయడం జరిగింది. అదేవిధంగా ఇక్కడ ఈ మున్సిపాలిటీని కూడా సుందర సుందర మున్సిపాలిటీగా చెత్త చేదారని లేకుండా మంచి రోడ్డు చేయాలని ఉన్నది దానికి పూర్తిస్థాయిలో కలెక్టర్ గారు సహకరిస్తారని పూర్తిస్థాయిలో మాట ఇవ్వడం జరిగింది నిజంగానే పిలిచిన వెంటనే కలెక్టర్ గారికి నేను మొన్న త్రీ డేస్ నుండి మా హైస్కూలు ఇవన్నీ మీరు చూడాలి నేను చెప్పిన తర్వాత కస్తూబా స్కూల్ కానీ ఆరు కూడా కట్టడం జరిగింది వారు కూడా మనసు పూర్తిగా చాలా ఘోరంగా మాటలు అంగీకరించి

రావడం జరిగింది వారికి కూడా ధన్యవాదాలు నేను చెప్తా ఉన్న మీరు ఇక్కడ కలెక్టర్గా రావడం అంటే ఒక రాజాధిరాజు వచ్చిన ఈ డిస్టిక్ కి ఈ జిల్లా కాబట్టి దానికి డిగ్నిటీ దానికున్న విలువ దానికున్న అడ్మినిస్ట్రేషన్ మీరు ఈ జిల్లాలో ఉన్నటువంటి ఉన్నటువంటి నాలుగు నియోజకవర్గాల్లో రెండు మండలాల్లో మీ పరిధిలోకి వస్తాయి అడ్డగూడూరు మోత్కూరు కనుక ప్రత్యక్షంగా మీరు చూస్తారు కాబట్టి ఈ కంప్యూటర్ యుగంలో డిజిటల్ క్లాసులు రావడం జరిగింది మీరు మీ నిధులనుండి నిధులు కేటాయించాలని కోరుకుంటున్నాను పాఠశాలలో సీసీ రోడ్డు వేయడానికి మరుగుదొడ్లు నిర్వహించాలని కోరారు మీరు కూడా మంచిగా చదువుకొని పిల్లలు మంచి మార్కులు తీసుకుంటారని ఎంతోమంది తెలుగు వాళ్ళు మార్పులు రాయాలని మీరు కూడా ఎవరైతే మంచి మార్కులు తీసుకుంటారో ఎంతమంది తెలుగు పిల్లలు బ్రహ్మాండంగా మంచిగా చదువుకొని పదికి పది మంచి మార్కులు సాధిస్తారో వారికి మంచి సన్మానం చేసి కార్పొరేట్ కళాశాలలో సీటు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు మీరు ఇక్కడ ఎంఈఓ లను లేరని ఎంఈఓ లను నియమించాలి బిల్డింగ్స్ కు రంగులు వేయాలని కోరారు.

క్రీడలో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు రూబీ మనకు ప్రత్యక్ష దైవం అని అన్నారు పాఠశాల అభివృద్ధికి నా పూర్తి సహకారం అందిస్తానని అన్నారు ఉన్నంత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి గారికి గౌరవనీయులు జిల్లా కలెక్టర్ గారికి నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో స్వాగతం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ గోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొండమల్లేపల్లిలో నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత..కేసు నమోదు



కొండమల్లేపల్లి జూలై 22 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలో సోమవారం నిషేధిత గుట్కా విక్రయిస్తున్న మరియు కలిగి ఉన్న గుండ్ల శీను అను వ్యక్తి నిర్వహిస్తున్న షాప్ నందు నిల్వ ఉంచిన ఇరవై వేల రూపాయల విలువగల నిషేధిత గుట్కా పట్టుకున్నట్లు ఎస్ఐ రాముర్తి తెలిపారు. గుండ్ల శీను ని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

**మండలాలో ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి.**

**వన మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట కలెక్టరేట్,జూలై 22(ప్రజాజ్యోతి):ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి,ప్రజా దర్బార్ దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు.ప్రజాపాలన కి సంబందించిన గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాలకి సంబందించిన దరఖాస్తు లలో మార్పులు చేర్పులు పై వెంటనే పూర్తి చేయాలని జడ్పీ



సిఈఓకి సూచించారు.అలాగే మండలాలో ప్రత్యేక అదికారులు నిరంతరం హాస్టల్స్,రెసిడెన్షియల్ స్కూల్స్,పి హెచ్ సి లు పర్యవేక్షించి గ్రామ స్థాయి లో,మండల స్థాయి లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ రుణ మాఫిపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా స్థాయి అధికారులు బదిలీలపై వెళ్లిన అధికారులను వెంటనే విడుదల చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు.జిల్లా కలేక్టర్ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారిగా చదివి వినిపించారు. ప్రజావాణిలో భూ సమస్య లపై 38 దరఖాస్తులు, డి.ఆర్.డి.ఓ 12,డి యం హెచ్ ఓ 8,ఇతర శాఖలకు సంబంధించి 22, మొత్తం 80 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సిఈఓ అప్పారావు,డి ఆర్డిఓ మధు సూదన్ రాజు,డిఈఓ ఆశోక్,డి డబ్ల్యూ ఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్,లత,వివిధ శాఖల అధికారులు,ఆర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తులు.. ఆగస్టు 5 వరకు గడువు

నాంపల్లి,జులై,22(ప్రజా జ్యోతి): రైతులకు జూన్ 28 వరకు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన, ఇంతవరకు రైతు బీమా నమోదు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి అర్హులైన రైతుల నుంచి వ్యవసాయ శాఖ దరఖాస్తులు స్వీకరిస్తుంది.దరఖాస్తు చేసుకొని వారు ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని నాంపల్లి వ్యవసాయ అధికారి మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు జూన్ 28 వరకు కొత్తగా పట్టా బుక్ వచ్చిన వారికి మరియు ఇంత వరకు రైతు భీమా నమోదు చేసుకొని రైతులు రైతు భీమా నమోదు చేసుకోవాలని ఏవో మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో భీమా చేసుకున్నా రైతులు భీమాలో మార్పులు చేర్పులు లేదా నామిని మార్పు కోసం ఈ నెల 30లోపు సరి చేసుకోవాలన్నారు.అందుకు కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం,రైతు పట్టా దారు పాస్ బుక్ (జిరాక్స్),రైతు ఆధార్ కార్డు (జిరాక్స్),నామిని ఆధార్ కార్డు(జిరాక్స్), ధరఖాస్తుదారులు18- 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా నమోదు చేసుకోవాలన్నారు. అప్లికేషన్ చేసుకొనుటకు రైతు తప్పనిసరిగా రావాలి లేనిచో అప్లికేషన్ తీసుకోబడదు.ఇంకా ఏమైనా మీకు సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.



## రోడ్డు అండర్ బ్రిడ్జి వినియోగదారులకి రైల్వే శాఖ సూచనలు

నల్లగొండ జులై 22(ప్రజాజ్యోతి): రోడ్డు అండర్ బ్రిడ్జ్ వినియోగదారుల కోసం గుంటూరు డివిజన్ రైల్వే శాఖ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా గుంటూరు డివిజన్ అధికారి మాట్లాడుతూ రోడ్డు వినియోగదారుల భద్రత మరియు రవాణా కోసం, గుంటూరు డివిజన్ ఇప్పటివరకు 188 రోడ్డు అండర్ బ్రిడ్జిలను లను నిర్మించిందని స్థానిక పరిస్థితుల కారణంగా కొన్ని భారీ వర్షాల సమయంలో కొన్ని అండర్ బ్రిడ్జి లు నీటితో నిండిపోతున్నాయి. భారీ వర్షాల సమయంలో కూడా వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పలు భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భారీ వరధల సమయంలో ట్రాఫిక్ ను ఆపడానికి అండర్ బ్రిడ్జిల దగ్గర వాచ మెన్ లను నియమంచామని తెలిపారు. 50సెంటీమీటర్ల నీటి స్థాయి సూచిక రెడ్ గుర్తులో ఆదించబడిందని నీటిమట్టం రెడ్ మార్క్ కంటే ఎక్కువగా ఉంటే వినియోగదారులు అండర్ బ్రిడ్జి గుండా ప్రవేశించకూడదని తెలిపారు. వరదలు సంభవించినప్పుడు పంపింగ్ పూర్తయ్యే వరకు రవాణా మూసి వేయబడుతుంది కాబట్టి ఈ విషయంలో వినియోగదారులు సహకరించాలన్నారు. 188 అండర్ బ్రిడ్జిలలో 14 చోట్ల నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నట్లు గుర్తించామని వీటి మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని జూన్ 2025 నాటికి అన్ని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.





## వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

### ఫోటోగ్రాఫర్ల ఎక్స్పో ట్రేడ్ షో ను విజయవంతం చేయండి

తిరుమలగిరి జూలై 22 (ప్రజాజ్యోతి) : ఈనెల 26,27,28 తేదీలలో ముషీరాబాద్ కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే ఫోటో(గ్రాఫర్ల ఎక్స్పో ట్రేడ్ షో ను విజయవంతం చేయాలని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరు యాదగిరి పాల్గొని పోస్టర్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలో భాగంగాకొత్త వరవడికి నాది పలుకుతూ పలు రకాల టెక్నీషియన్లు,కెమెరాలు ప్రదర్శనలో పెడతారని,ఫోటో వీడియో గ్రాఫర్లకు కావలసిన అన్ని రకాల పరికరాలు దొరుకుతాయని, ప్రత్యేకంగా వాటి కొరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, ఒక రకమైన ఫోటోగ్రాఫర్లకు జాతర వంటి మహా కార్యక్రమం అన్నారు. భారి సంఖ్యలో పాల్గొని రాష్ట్ర కమిటీ ఇచ్చే సందేశాన్ని తెలుసుకొని ఫోటోగ్రాఫర్ల మనుగడకై పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఫోటో వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు జలగం వేణు,జిల్లా కోశాధికారి బండారి లాలు, సీనియర్ ఫోటోగ్రాఫర్ లు బి కిష్టు నాయక్, ఎస్ శ్రీనివాస్, మల్లేష్, శ్రీరాములు,సుధీర్, భాస్కర్, గంగాధర్, అశోక్, అజ్జు, పరశురాం,రమేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పడిశాల సదరసాపురం మధ్యన ఉన్న రోడ్డును డాంబర్ రోడ్డుగా మార్చాలి



యాదాద్రి భువనగిరి. జూలై 22: (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి. పెద్ద పడిశాల సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సదరుసాపురం మరియు పెద్ద పా డిశాల మధ్యన ఉన్న కంకర రోడ్డుగా మరమ్మతులు చేపట్టాలని నీరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా మండల నాయకుడు పోతర బోయిన సత్యనారాయణ మాట్లాడుతు ఈనెలలో సిపిఎం పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోరుబాట సందర్భంగా ఈ యొక్క కార్యక్రమం శేషం అన్నారు 2005లో ఈ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోయి ఉంటే సిపిఎం గ్రామశాఖ ప్రజలను కదిలించి శ్రమదానం చేసి కంప చెట్టును తొలగించడం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం ఒళ్లన అప్పటి ప్రభుత్వం కంకర రోడ్డుగా మార్చారన్నారు ఇప్పుడు కంకర మొత్తం తేలి రోడ్ అంతా గుంతల మయంగా మారిందన్నారు గత ప్రభుత్వం లో ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదన్నారు ఈ ప్రభుత్వం అయినా ఎమ్మటే మరమ్మతులు చేపట్టి డాంబర్ రోడ్డుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో శాఖ పురం లింగయ్య ఎండి ఖలీల్ రావుల పద్మ యాదమ్మ ఉత్తరమ్మ చిన్నబోయిన మల్లయ్య గుడ్డు లింగయ్య పోతురమైన అంజయ్య గ్రామ మహిళలు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ రెండవ దశ కాలువ నీళ్లు విడుదల చేయాలి

### రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ :




తిరుమలగిరి జూలై 22 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తిరుమలగిరి మండల రైతు సంఘ నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశం జంపాల శ్రీను అధ్యక్షతన స్థానిక మల్లీశ్వరి థియేటర్ లో జరిగింది. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగము ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు నడుపుటకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండల జిల్లా రాష్ట్రం నిర్మాణ పరంగా రైతు సంఘాన్ని పటిష్టపరుచుటకు నిర్మాణ కౌన్సిల్ జరుపుతున్నామని అన్నారు. నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరిపి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీల పైన తక్షణమే అందించాలని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేశామని చెబుతున్న చాలామంది రైతులు ఇంకా మాకు రుణమాఫీ కాలేదని రైతాంగం ఆందోళన ఉన్నారు. వారికి కూడా తక్షణం లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అని కొంతమందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకుంటే తెలంగాణ రైతాంగ ఆగ్రహానికి తెలంగాణ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. వానకాలం పంటకు అందించాల్సిన రైతు భరోసా ఇంతవరకు రైతులకు అందించలేదని అవి తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు కల్తీ ఎరువులు విత్తనాలు రాకుండా చూడాలని ఆయన అన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లముల యాదగిరి, రైతు సంఘం నాయకులు జంపాల శ్రీను,తిప్పిరాల శ్రీకాంత్, ఎల్లముల యాదగిరి, ఫయాజ్, నాగులుగాని మల్లయ్య, జంపాల మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# అసైన్డ్,పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం




మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): సంవత్సరాల తరబడి పోడు భూములు కొట్టుకొని జీవనం సాగిస్తున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశమ%శీ% లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అసైన్డ్, పోడు రైతులకు పట్టాలివ్వకుండా వాళ్ల మీద అక్రమ కేసులు బనాయించి భూమిని గుంజుకునే ప్రయత్నం చేసినదని, ధరణి పేరుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తరతరాలుగా భూమి కబ్జాలో వుంటూ సాగు చేసుకుంటున్న రైతులకు కూడా పట్టాలు లేవన్నారు. భూమిపై కబ్జాలో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాల అవలంబిస్తూ కార్మిక రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో మౌలిక సమస్యలు, నిరుద్యోగం, పేదరికం,అవినీతిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. ఈ బడ్జెట్లో రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు అనేకసమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ కేంద్రంలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. పోలేపల్లి ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సహాయ కార్యదర్శులు కోటయ్య, శాంత, ఆదర్శ పాఠశాల చైర్మన్ ధీరావత్ బుజ్జి, పేరుపొంగు లక్ష్మయ్య, ఉషా నాయక్, డి చిన్న, డి శ్రీకాంత్ పేరుపొంగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిక్కుల బ్రిడ్జి కాల్వ కట్ట వలన ప్రమాదాలకు గురి కావొద్దు

### తహసీల్దార్ హేమమాలిని



నడిగూడెం జూలై 23( ప్రజా జ్యోతి ): మండలంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్ట 120 మైలు వద్ద (సిక్కుల బ్రిడ్జి) కాల్వకట్ట ప్రమాదకరంగా ఉండటం వలన ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటుచేసినట్లు తాసిల్దార్ హేమమాలిని తెలిపారు. రామాపురం మరియు కృష్ణానగర్ పరిసర ప్రాంతాల రైతులకు ఎడమ కాలువపై కృష్ణ నగర్ వైకుంఠధామం నుంచి సాకిరాల వరకు రాకపోకల నిషేధించినట్లు తెలిపారు కాల్వ కట్టపై వాహనాలు తిరగకుండా కంచి వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సయ్యద్ ఇమామ్, ఎంపీ దుర్గాప్రసాద్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, ఆర్ ఐ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలు ఆలకించి... కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

### దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ
### ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలంటూ సూచన

మిర్యాలగూడ, జులై 22,( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకులాన్ని సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్లోకి వెళ్లి భోజనాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం అన్ని సక్రమంగా వస్తున్నాయా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లాస్ రూములను పరిశీలించారు. వారి సమస్యలను,అవసరాలను ఆలకించారు. తీరుస్తానని అభయమిచ్చారు. ఆపై నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగాపర్యావరణ పరిరక్షణ కోసం,కాలుష్య నివారణ కోసం ప్రతి విద్యార్థి మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. మొక్కల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచిగా చదువుకోవాలని కోరారు. ఉన్నత లక్ష్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, గురువులకు, మిర్యాలగూడ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తాను సమకూర్చుతానని విద్యార్థులకు అభయమిచ్చారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందజేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సహించబోనని హెచ్చరించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఉన్నారు.